# Dr.A.K.Venugopal Reddy Appointed as Dravidian University DDE Director In-Charge

తేది:18.09.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా డా.ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి నియమితులయ్యారు. వర్సిటీ వైస్-చాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి గారి ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు బుధవారం దూరవిద్యా ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా డా.ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు దూరవిద్యా కేంద్రంలో ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా ఆయన తన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




